కొదలేనితపములు కోటానఁగోటులు-
వదవ నాదరించి యటమీఁద
వదిలమైనకర్మబంధములన్నియు
వదలింపుకొనికదా వైష్ణవుఁడు ట ॥ము॥

తనివోనియాగతంత్రములు లక్షలసంఖ్య
అనఘుఁడై చేసినయటమీఁద
జననములన్నిట జనయించి పరమపా-
వనుఁడై మరికదా వైష్ణవుఁడౌట ॥ము॥

తిరిగితిరిగి పెక్కుతీర్థములన్నియు-
నరలేక సేవించినటమీఁద
తిరువేంకటాచలాధిపుఁడై నకరిరాజ-
వరదునికృపఁగదా వైష్ణవుఁడౌట ॥ము॥

(ఈ సంపుటము. పాట 141)

వైష్ణవమునకు తానూహించిన లక్షణములను ఈ క్రింది విధముగ అన్నమయ్య పాడినాడు.

ఆహిరి

మదమత్సరము లేక మనసుపేదైపో
వదరినయాసలవాఁడువో వైష్ణవుఁడు ॥పల్లవి॥

ఇట్టునట్టుఁ దిరిగాడి యేమైనాఁ జెడనాడి
పెట్టరంటాఁ దోయరంటాఁ బెక్కులాడి
యెట్టివారినైనా దూరి యెవ్వరినైనఁ జేరి
వట్టియాసలఁబడనివాఁడువో వైష్ణవుఁడు ॥మద॥

గతవకాంతుఁ జిక్కి కామునివిద్యలఁ జొక్కి
విడిపి నేమైనాఁ గని దిక్కుదిక్కు
హాతలిగుణముతోడ పుడుటువిద్యలఁ జాల
వరదఁ దాఁకి వదలనివాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥

ఆవల వారలఁ జెరవాడఁగ వివివివి
చేవమీరి యెవ్వరినిఁ జెరవాడక
కోవిదు శ్రీవేంకటేశుఁ గొలిచి పెద్దలకృప
వావివర్తనగలవాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥

(ఈసంపుటము. పాట ౬౫)

ఈలక్షణము ఇంచుమించు అధ్యాత్మికిని సంబంధించినదే.

వేదాంతులకు సహజమైనసంసారనింద ఈతని అధ్యాత్మ-కీర్తనలలో విశిష్టమైనస్థానము నాక్రమించియున్నది. ఈతని సంసార-దూషణమును వినినచో మహాభోగికూడ విరక్తుడుకాక తప్పదు. దీని సారమేనేమో కవికర్ణరసాయనములోని ఈ క్రిందిపద్యము.

గీ॥ యతి విటుఁడు గాకపోవు పెల్లుస్మృతిసు-
కావ్యశృంగారవర్ణనాకర్ణనమున
విటుఁడు యతిగాక పోఁడు వెస మతిసు-
కావ్య వైరాగ్యవర్ణనాకర్ణనమున

(కవికర్ణరసాయనము. పీఠిక - ౩౨.)

అన్నమయ్యకు తన గురువులవలన వచ్చిన వైష్ణ[illegible] దానివలన తాను సాధించినసుగతి, చాలగొప్పగా [illegible]యుచున్నది. అమతదీక్ష తనను ఎంతవానిగా జేసినదో

42742

## ముఖారి

సేవింతురా యితనిఁ దెలిసి సురలిట్లనే
కావించె మమ్ము నెక్కడిదైవ మితఁడు ॥పల్లవి॥

పాలచవి యితఁడెఱుఁగు పాలఁ దవిలించ గో-
పాలుఁడని నేమితని భజియించఁగా
పాలుపడి తల్లిదనుఁ బాలుపహితంబు నే-
కాలమునఁ దాఁపె నెక్కడిదైవ మితఁడు ॥సేవిం॥

పుట్టింపఁ దానె మఱి పురుషోత్తముఁడు మంచి-
పుట్టువొసగిననుచుఁ బూజించఁగా
పట్టుకొని మమ్ముఁ దెచ్చి బలిమిఁ బుట్టువులెల్లఁ
గట్టిపెట్టించె నెక్కడిదైవ మితఁడు ॥సేవిం॥

కర్మకర్తారుఁడని కదలేవిపుణ్యముల-
కర్మఫలములు దనకుఁ గైకొలుపఁగా
కర్మగతిఁ దెచ్చి వేంకటవిభుఁడు మావుతయ-
కర్మములఁ జెరిచె నెక్కడిదైవ మితఁడు ॥సేవిం॥

(ఈ సంపుటము పాట - ౨౧౨)

చనవుబలముకొలది స్వామిని నిలదీసి అడిగిన ఖండితవాది తత్త్వమునకు:—

## ధన్నాసి

సామాన్యమా పూర్వసంగ్రహంబగుఫలము
వేమరునఁ దెలిసెఁగా నేఁడు నీవలన ॥పల్లవి॥

శ్రీరాగం

ఎందాఁక నేచిత్త మేతలఁపో
ముందుముందు వేసారితి మఱిగి వేసరితి ॥ పల్లవి ॥

ఏమిసేతు నేదచొత్తు నేమని బోధింతును
నామాఁట విని దిదే నావిహారము
[౧]యేమరినాఁ దలఁపించీ నేమైనా గడించీ
సాముసేసి వేసారితి జడిసి వేసారితితి ॥ ఎందాఁ ॥

యేద చుట్టా లేద బంధు లేద పొందు లెవ్వరూ
తోడైనవారుఁ గారు దొంగలుఁ గారు
కూడుచీరగానిచోటై కొరగానిపాటై
వాడివాడి వేసారితి వదిలి వేసారతి ॥ ఎందాఁ ॥

యెందున్నాఁ దేమిసేసీ నెక్కడ భోగించీని
విందులకువిందయినవేంకటేశుఁడు
యిందరిహృదయములో నిరవై యున్నాఁ డతఁడు
చెంది నన్నుఁ గాచుఁగాక చెనకి వేసారితి ॥ ఎందాఁ ॥ 88

15 రేకు ఆహిరి

ఊరికిఁ బోయెడి[౨]వోతఁడ కడు-
చేరువతెరు వేఁగి చెలఁగుమీ ॥ పల్లవి ॥

ఎడమతెరువువంక కేఁగిన దొంగలు
తొడిఁబడఁ గోకలు దోఁచేరు
కుడితెరువున కేఁగి కొట్టువడక మంచి-
నడిమితెరువుననే నడవుమీ ॥ ఊరి ॥

---

౧. 'ఏమరిన' అని రేకు. ౨. 'ఓ + అతఁడ' = ఓమనిషీ.

ఆహిరి

ఎటువంటిరౌద్రమో యెటువంటికోపమో
తటతట విరువంక దాఁటీ వీఁడే[1] ॥ పల్లవి ॥

తోరంపుఁజెమచేతుల మల్లచఱచి
దారుణలీలఁ జెదవు లవుడుకఱచి
కారించి చాణూరుఁ గడుభంగపఱచి
వీరుఁడై యెముకలు విఱచీ వీఁడే ॥ ఎటు ॥

పిడుగడచినయట్టు పెడచేత నడిచిం-
పడనీక పురములోపలఁ జొరఁజొడిచి
తొడికి చాణూరు నెత్తుక దయవిడిచి
వడిపెట్టి నెత్తురు వడిచీ వీఁడే ॥ ఎటు ॥

ఱసకొట్టుచును పూరువులఁ జెమరించి
మసిగాఁగ జెదపెదమల్లుల దంచీ-
నెసఁగి శ్రీతిరువేంకటేశుఁడై మించి
ముసిముసినవ్వుల ముంచీ వీఁడే ॥ ఎటు ॥ 211

ఆహిరి

ఆనమీఁద ఏమిపో (పో?)[2] దాఁక, యీ-
గాసిఁబరచుతనకపటమే సుఖము ॥ పల్లవి ॥

తిరమగుఁగర్మము దెగుదాఁక, । తన-
గరిమసుఖము పొగడునందాఁక[3]
పరమార్థం బగపడుదాఁక, తన-
పరితాపపులంపటమే సుఖము ॥ఆన॥

---

ఱేకు, 48. 1. కడపటి చరణములో మాత్రము 'వీఁడే' తక్కినచోట్ల నెల్ల 'వాఁడే'. ఱేకు 58. 2. ఏమిపోదాఁక 3. పొగడనుదాఁక. ౧. 'చిఁ(బర' రేకు.

41 రేకు ఆహిరి

కాక మరి యింతేల కలుగఁ దమకేతమకు
చేకొన్నకోరికలు చేరువందాఁకా ॥పల్లవి॥

దొరతనములన్నియును దొరసినందాఁకా
నెరతనములన్నియును నెరపినందాఁకా
గరగరికలన్నియును కలసినందాఁకా
విరసంబులన్నియును విసుగువందాఁకా ॥కాక॥

యెదమాటలన్నియును యెనసినందాఁకా
అదియానకోరికలు అదుకునందాఁకా
బదిగొన్నగుక్కిళ్లు చవిగొన్నయందాఁక
వాద లోముటలు మోహ ముదుఁగునందాఁకా ॥కాక॥

యీవెల్లఁ దమయాత్మ యిచ్చగించినదాఁక
శ్రీవేంకటేశుకృప చేరునందాఁక
లోవెలుతులన్నియును లోఁగొన్నయందాఁక
వేవేగ బంధములు వీడునందాఁకా ॥కాక॥ 249

వరాళి

ఏమిసేయువార మిఁకను
ఆమనిచేలంపచ్చలాయ బ్రదుకు ॥పల్లవి॥

దీపనమనియెడితీరనియాస
రేపుమాపుఁ బెదరేఁచఁగా
తోపుసేయఁగరాక దురితపుతరవుల-
కాపదలకు లోనాయ బ్రదుకు ॥ఏమి॥

తక్కాలాలు నరుకులు ౧పవిగెపప్పులును
చెక్కనమెత్తవిత్తూఁటచెఱకులును
పెక్కువగా నుట్లలో నిండెల నించిన నవే
తక్కనెగోదబిడ్డకుఁ దాచేరుమంది ॥బాలు॥

నువ్వులుఁ జిటిబెల్లాలు మున్నవిచిమ్మిలులు
నువ్వుటడియునుఁ జిన్నిమరుగులును
౨యెవ్వారు వేంకటపతి కెఱుగించ నారగించి
కివ్వకివ్వ నవ్వ నలఁకించీజుండీ ॥బాలు॥258

కన్నడగౌళ

౩పుండు దీపుల కెల్లఁ బుట్టక మానదు
పుండు మాన మందువోయఁగదయ్యా ॥పల్లవి॥

నెత్తురు నెమ్ములు నిండినపుంటికి
తిత్తిలో సోదించనేరా
నిత్తెమూ వేసీళ్లఁ గడిగినాను
మత్తిలి పుట్టు మానదేలయ్యా ॥పుండు॥

చల్లఁగూడు పెట్టి చల్లఁగాఁ బొత్తు-
లెల్లఁ బెట్టి బిగియించఁగాను
కల్లగాదు చీము గారు తొమ్మిదిగండ్ల
పిల్లలాఁ దాలఁ బెట్టేఁగదయ్యా ॥పుండు॥

ఆదినుండి పాకమైనది యెవ్వ-
రేదిరో మొక మేరుపడదు
ఆదరించి వేంకటాధిప నీవింక
సోదించి మానఁజూడఁగదయ్యా ॥పుండు॥ 257

---

౧. 'పవిగలు' యితిస్థానములో నుండుట గమనింపవలెను.
౨. 'యెవ్వరు' పూ.ము.పా. ౩. ఈపాటలో పూ.ము.పా. న "ప్రగ్రహ"చిహ్నము లేవు.

### సామంతం

తొక్కనిచోట్లు దొక్కెడిమనను
యెక్కడ గతిలే దింకనో తెరువు ॥పల్లవి॥

పాపము వాయదు పైపై మనసున
కోపము దీరదు కొంతైనా
దీపనబాధయుఁ దీర దిన్నియును
యేపునఁ బెనఁగొనె నింకనో తెరువు ॥తొక్క॥

[2]యెవ్వనమదమును నెరయదు కోరికె
కొవ్వును నణఁగదు కొంతైనా
రవ్వగుమమకారముఁ బెదఁబాయదు
యెవ్విధియును లే దింకనో తెరువు ॥తొక్క॥

వెఱపును విడువదు పెదమాయలఁబడి
కొఱఁతయుఁ దీరదు కొంతైనా
తెఱఁ గొసఁగేటిశ్రీతిరువేంకటపతి-
నెఱిఁగినెఱఁగలే మిఁకనో తెరువు ॥తొక్క॥ 276

### సాళంగనాట

ఎట్టివారికినెల్ల నిట్టికర్మములు మా-
[3]యెట్టివారికి నింక నేది తోవయ్య ॥పలవి॥

పాముఁజంపినయట్టిపాతకమునఁ బెద్ద-
పాముమీఁద నీకుఁ బవళించవలసె
కోమలిఁజంపినకొఱఁతవల్ల నొక్క-
[4]కోమలి నెదఁ బెట్టుకొని యుండవలసె ॥ఎట్టి॥

౧. 'ఓతెరువు' సంబోధనమా? 'తెరువా' కావలె. ఇంకనో తెరువు=ఇంకానా మనకు త్రోవ? అని కావచ్చు. ౨. 'యవ్వన' పూ.ము.పా. యతిభంగము. 'యెరయ' లోని యకారమునకు గూర్చిరేమో? ౩. 'యిట్టి' పూ.ము.పా. 'మాయట్టి' అనుదానికి 'మాయెట్టి' అను వ్యావహారికరూపము ఈ వాఙ్మయమున గలదు. ౪. 'గోమలి' పూ.ము:పా.

పెట్టినజంగయు పెంపుమిగుల మొలఁ
గట్టినకానెయు గర్వమున
నిట్టనిలిచి పూనినచేత పదిమి-
దిట్ట వీఁడువో దేవునిబంటు ॥ మాయ ॥

నవ్వుచు లంకానగరపుదనుజుల-
కొ వ్వణఁచినకపికుంజరుఁడు
మువ్వురువేల్పుల మొదలిభూతియగు-
రవ్వగు సీతారమణునిబంటు ॥ మాయ ॥

పంకజసంభవుపట్టముగట్టను
వుంకించిన తనవాదయనిచే
పొంకపుకలశాపురహనుమంతుఁడు
వేంకటగమణునివేడుకబంటు ॥ మాయ ॥ 279

46 రేకు శంకరాభరణం

పరుసము సోఁకియు బ్రదుకవద్దా
తిరిగి కర్మము లింక తీదీపులా ॥ పల్లవి ॥

పదిగాలువదియున్న ప్రాణాచారముల-
పదఁతుల నధములఁ బాలించితి
యిదుమలఁ బెదఁబాప నింకనేల తెగి కొంక
[1]గడిచీటిచ్చియు నింకఁ గద మున్నదా ॥ పరు ॥

మితిలేనిధనములు మెరపి కానుకగొని
అతిపుణ్యు లిందరి నలర్చించితి
ధృతిహీనులకు నెల్ల దిక్కయి కాతువుగాక
వ్రతముచెల్లిన నింక వట్టఁగట్లా ॥ పరు ॥

౧. 'గడియించి తెచ్చియు' పూ. ము. పా.

పటపటన దిక్కులు పగుల బగతులఁ దునిమి
నటియించితివి మామనగరికాద
కుటిలబహుదైత్యాంతకుఁడవు వేంకటరాయ
పుటమెగసితి జగంబులయింటికాద ॥ అరి ॥ 294

## పాడి

బలువగుఁ దనరూపము చూపెను
కలదింతయుఁ దనఘన తెలిఁగించెను ॥ పల్లవి ॥

౧పాండవరక్షణపరుఁడై నరునకు
నండనే తెలిపె మహామహిమ
దండి విడిచి తనదయతో నర్జునుఁ-
డుండఁగ మగటిమి నొదఁబడఁ బలికె ॥ బలు ॥

మగుడఁగ కులధర్మములుఁ బుణ్యములు
తెగి పార్థున కుపదేశించెను
నగుచు నతనితో నానాగతులను
నిగమమునియమము నిజ మెరిఁగించెను ॥ బలు ॥

వెరవుమిగుల నావిజయుని మనుమని
పరీక్షిత్తుఁ దగఁ బ్రదికించెను
తిరువేంకటగిరిదేవుఁడు దానై
గరిమల భారతకథ గలిగించెను ॥ బలు ॥ 295

## సామంతం

బలువగుకర్మము లివివో జీవుల ప్రారబ్ధంబులు సంచితంబులును
బలిసి తీర వివి పెరుగనేకాని బ్రహ్మలబహుకల్పంబులదాఁక ॥ పల్లవి ॥

---

౧. 'పాండమరక్షక' రేకు.

శ్రీ వేంకటపతి యొక్కఁడె చెప్పఁగ జగములకెల్లను
దైవము నాతుమలోపలిధనమనఁగా వినియు
సేవింపరు పామరు లీదేవుని మధురంబొల్లక
వావిరిఁ బులుసులు చేఁదులు వలెనని కొనునట్లు ॥ ప్రాణ ॥ 362

ధన్నాసి

ఘోరదురితములచే గుణవికారములచే-
నిరితిఁబడునాకు నేది తెరువు ॥ పల్లవి ॥

హరి జగన్నాథు * లోకారాధ్య-
నెరఁగనేరనివాని కేది తెరువు
పరమపురుషుని జగద్భరితు నంతర్వ్యాప్తి-
నిరవుకొలుపనివాని కేది తెరువు ॥ ఘోర ॥

శ్రీ వేంకటేశుఁ దలఁచినవెనక సకలంబు-
నేవగింపనివారి కేది తెరువు
దేవోత్తమునిమహిమ దెలిసితెలియఁగలేని-
యావివేకంబునకు నేది తెరువు ॥ ఘోర ॥ 363

70 రేకు ఆహిరి

ఏపనులు సేసినా నిటువలెనేపో
యీపనికిఁ జొరవిపని యేటిలోపైరు ॥ పల్లవి ॥

హరికథలమీఁదిప్రియమబ్బు(బ్బే?)నా తొంటితమ-
పరిపక్వమగుఁదపఃఫలముగాక
గరిమె నిదిలేకున్నఁ గలకాలములుఁ జేయు-
నిరతంపుఁదపమెల్ల నీటిలో[1] వ్రాఁత ఏప ॥

* ఇందు 'అఖిలాత్మకుంటి' వద మొకటి యైదుమాత్రలది లోపించినది గాఁబోలును.
ఎదురేకు 47. 1. నీటిపై.

బడి నింద్రియములబంతులు నఁరిపి
కదురతుల దండగట్టలతో
యెడనెడ శ్రీవేంకటేశుమహిమ లవే
ఆదియాలపుమాయారంభములు ॥ కోరు ॥ 387

81 రేకు దేసాళం

వీనిఁ జూచియైన నేము విరతిఁబొందగలేము
పూని మాబ్రదు కిందుఁబోలదాయఁగా ॥ పల్లవి ॥

పరుల వేఁడఁగబోవు పరపిందకుఁ జొరవు
పరపురుషార్థమే ఫలవృత్తితతులెల్ల
నరులమై ఘనులమై నానాబుద్ధు లెఱిఁగి
పొరి మాబ్రదుకు లిందుఁబోలదాయఁగా ॥ వీనిఁ ॥

కామక్రోధాదులు లేవు కామతత్త్వ మెఱఁగవు
కామించినట్లవు నెక్కడనైనా శిల లివి
దీమసము గలిగియుఁ దెలివి గలిగియును
భూమిలో మాబ్రదు కందుఁబోలదాయఁగా ॥ వీనిఁ ॥

వొకరిఁ గొలువఁబోవు వొకపంట సేయఁబోవు
వొకమానిగూడు చేరివుండు పక్షు లాడనాడ
వొక శ్రీవేంకటపతి నమ్మియుండలేము
౧మొకెమో మాబ్రదు కిందుఁబోలదాయఁగా ॥ వీనిఁ ॥ 388

సాళఁగం

పనిమాలినట్టి వట్టి౨పఱఁదుగాక । మాకు
నవిచి యిదియు నొక్కనగుఁబాట్లా ॥ పల్లవి ॥

౧. 'ముఖ్య' శబ్దభవమా? అర్థము అదే కావచ్చు ౨. 'వఱఁదు' పూ.ము.పా.

మానరావికర్మమార్గము లటు మాని
పూవినయతులే పూజ్యులట
౧నీనారాయణవియతే ధర్మమాయ
యీపని యొకటియు నెఱఁగఁగవలయు ॥విధి॥

యిన్నిట శ్రీ వేంకటేశ సీదాసుఁడై-
వున్న విచారాల నొదుగనేలా
విన్నుఁగూర్చినట్టివిజభక్తి గలదవి
తిన్ననై తెలిపేటితెలివే కలది ॥విధి॥ 393

## రామక్రియ

సులభుఁడు మధుసూదనుఁడు మన-
మెలమి నమ్మిన విట్టేనుండీ ॥పల్లవి॥

పడుచుమాటన కా౨ప్రహ్లాదునెదుట
పొడచూపె నాదిపురుషుఁడు
అడవిధేహావక అదంతిమొఱకును
తడవికాచినదైవమునుండీ ॥సుల॥

ఆఁకుమాటలవక అంతలో ద్రౌపదివి
వాఁడిమిఁ గాచినవరదుఁడు
పోఁడిమిఁ బేదనక పొందినకుచేలు౩
పీఁడె సంపదిచ్చె విష్ణుఁడు నుండీ౪ ॥సుల॥

వీరువారన కిదె వేఁడినవరములు
సారెకు నిచ్చినసర్వేశుఁడు
మేరతో లోకముల మెఱసె నిప్పుడును
యీరీతి శ్రీ వేంకటేశుఁడేనుండీ ॥సుల॥ 394

౧. 'నారాయణ నీనియతే ధర్మమాయ' అనుట సహజము ప్రాసనిర్బంధముకాదోదు.
౨. 'ప్లంహ్లాదు' రేకు. ౩. 'కుచేలునికి' రేక 'కుచేలుకు' కావచ్చు. ౪. 'నమ్మి' రేకు.

